APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



## వ్యాపారాల కోసం తెలంగాణకు రావద్దు

ఏపీ పొలిటీషియన్స్‌కు టీలీడర్స్ వార్నింగ్!

2లో



## ఎవరి సొమ్ముతో పంపారు?

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 23-10-2024 | సంపుటి : 15 | సంచిక : 113 | పేజీలు : 12 | వెల : 5/-

## తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో

# ఒకే తీరు రేర్ సీన్!

- రొటీన్‌కు భిన్నమైన సీన్ రెండు రాజకీయాల్లో నెలకొనటం విచిత్రం
- ఇరు రాష్ట్రాల ప్రతిపక్ష నేతలిద్దరు అసెంబ్లీకి హాజరుకాకపోవటంపై చర్చ
- విపక్ష నేత అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ అంటుండటం
- జగన్ అసెంబ్లీకొచ్చి నాకు నమస్కారం పెట్టాలనుందన్న ఏపీ స్పీకర్?






**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రొటీన్ కు భిన్నమైన సీన్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయాల్లో నెలకొందని చెప్పాలి. కారణం ఏమైనా కానీ తెలుగు రాష్ట్రాల ప్రతిపక్ష నేతలు ఇద్దరు అసెంబ్లీకి హాజరుకాకపోవటం చర్చగా మారింది. తెలంగాణలో రేవంత్ సర్కారు కొలువు తీరి దగ్గర దగ్గర ఏడాది కానుంది. ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరైన సందర్భం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సాధారణంగా ముఖ్యమంత్రి సభలో ఉండాలని ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాల్నివినాలని సమస్యలకు పరిష్కారాలు చెప్పాలన్న డిమాండ్ తరచూ వినిపిస్తూ ఉంటుంది. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రే ప్రతిపక్ష నేతను అసెంబ్లీకి రావాలని ఆయన చర్చల్లో పాల్గొనాలంటూ తరచూ వ్యాఖ్యలు చేయటం రొటీన్ కు భిన్నం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ విపక్ష నేత కం గులాబీ బాస్ కేసీఆర్ ను అసెంబ్లీకి హాజరు కావాలని కోరటం తెలిసిందే. అసెంబ్లీ వేదికగానే కాదు.విడి సందర్భాల్లోనూ ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి హాజరైతే బాగుంటుందన్న మాటను తరచూ చెప్పటం తెలిసిందే. ఇదిలా ఉంటే ఏపీ అసెంబ్లీకి ప్రతిపక్ష నేత (ప్రధాన ప్రతిపక్ష నేతగా జగన్ కు గుర్తింపు లేకపోవటం తెలిసిందే. అసెంబ్లీలో ఉన్న బలానికి అనుగుణంగా ఈ హెూదా దక్కలేదు. దీనిపై ఆయన ఇప్పటికే పోరాటం చేస్తున్నారు) జగన్మోహన్ రెడ్డి కూడా అసెంబ్లీకి హాజరు కాకపోవటం తెలిసిందే! త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాలకు అయినా అసెంబ్లీకి వస్తారా? అన్నదిప్పుడు


మిగతా 2వ పేజీలో...

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

# ఎల్లిపోతారా?!

- కాంగ్రెస్ వీడనున్నట్లు విస్తృత ప్రచారం!
- గంగారెడ్డి హత్యతో పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు
- కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్న సీనియర్ నేత
- ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ పార్టీలోకి రావటంతో అసహనం





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీకి గుడ్ బై చెప్పే అవకాశాలున్నాయి. ఆయన త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నారని తెలిసింది. ఈ మేరకు జగిత్యాలలో ఆయన తన అనుచరులతో సమావేశ-మైన జీవన్ రెడ్డి ఒకటి, రెండు రోజుల్లో తన నిర్ణయాన్ని ప్రకటించనున్నారని చెబుతున్నారు.

**గంగారెడ్డి హత్య తో పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు**

తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. మీకో దండం! మీ పార్టీకో దండం! అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస-్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు.

**కాంగ్రెస్‌లో సీనియర్ నేత**

జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. కానీ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత హత్యలు పెరిగాయని, శాంతిభద్రతలు పెరిగాయని జీవన్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...



# పెండింగ్‌లో ఉద్యోగుల ఐదు డీఏలు

- రేవంత్ సర్కార్‌కు అల్టిమేటం
- తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్
- నగదు రహిత హెల్త్ స్కీమ్ అమలుకు విజ్ఞప్తి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బకాయిపడిన డీఏలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తమ డీఏలు చెల్లించాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించి తమకు నిజమైన దీపావళి అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తులు చేశారు. సుదీర్ఘకాలంగా తమ సమస్యలు అపరిష్కృతంగా ఉండడంపై తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ప్రధానంగా తమకు చెల్లించాల్సిన 5 డీఏ బకాయిలు, జీఓ నం.317పై మంత్రుల ఉప సంఘం నివేదిక, కొత్త ఆరోగ్య పథకం అమలు, సీపీఎస్ రద్దు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో

మిగతా 2వ పేజీలో...

# తగ్గని రేవంత్ దూకుడు!

- మూసీ ప్రాజెక్టుకు బడ్జెట్లో వెయ్యి కోట్లు?
- మూసీ కాంట్రాక్టు మంత్రి పొంగులేటి రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కేనని ప్రచారం?
- అభివృద్ధి ప్రాజెక్టుల ప్రభుత్వ అధ్యయన బృందంలో పొంగులేటి
- ఎలాంటి సంబంధంలేని పొంగులేటి బృందంలో ఉండటమేమిటన్న చర్చ





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రపంచంలోఅత్యంత కలుషితమైన నదుల్లో మూసీ ఒకటి. ఇప్పుడు దీని రూపురేఖలుమార్చేయాలని అనుకుంటోంది ప్రస్థుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం.ఆక్రమణలతో అన్యాక్రాంతమైపోయిన ఈ నదికి పునరుజ్జీవం కల్పించాలని అనుకుంటోంది. లండన్లోని థేమ్స్ నది, సియోల్లోని చియోంగ్ జియోన్ నది లాగా దీన్ని సుందరీకరించాలనుకుంటోంది. తెలంగాణలో మూసీ నదికి ఘన చరిత్ర ఉంది. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన ఈ నది పేరు కూడా ఎత్తలేని పరిస్థితి వచ్చింది. గంగా, యమున, గోదావరి, కృష్ణ, కావేరి ఇలా చెప్పుకుంటూపోతే దేశంలో ఎన్నో నదులు ప్రవహిస్తున్నాయి. వీటిని ఎంతో ఆరాధిస్తారు ప్రజలు. కానీ మూసీ అనగానే మురికికూపం మాత్రమే గుర్తుకు వస్తుంది. అయితే ఇప్పుడు మూసీ పునరుజ్జీవం పేరుతో రేవంత్ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు పెట్టి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రయత్నిస్తుంది. సియోల్లోని చియోంగ్ జియోన్ నది కూడా 2003 వరకూ మూ-సీలాగే ఉండేది. ఆ తర్వాత దాన్ని ప్రక్షాళించారు. ఇప్పుడు ఆ నది అందాలు చూడడానికి రెండు కళ్ళూ చాలవు. ఏటా 2 కోట్ల మంది పర్యాటకులు ఈ నదిని సందర్శిస్తున్నట్టు అంచనా. చియోంగ్ జియోన్ నదిని ప్రక్షాళించిన తర్వాత పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా

మిగతా 2వ పేజీలో...

# ఎవరి సొమ్ముతో పంపారు?

- కొరియా టూర్‌పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శలు
- జర్నలిస్టుల్ని పర్యటనకు పంపడంపై కీలక వ్యాఖ్యలు
- ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపైన, మల్లన్న ధ్వజం.
- జీవో 29, బీసీ రిజర్వేషన్లఅంశాలపై ప్రభుత్వ వైఖరి ఏమిటి?

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :



జీవో 29, బీసీ రిజర్వేషన్లు వంటి పలువు-రు జర్నలిస్టులను దక్షిణ కొరియా పర్యటనకు పంపడంపై అధికార పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరి సొమ్ముతో వారిని కొరియాకు పంపారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాళ్ళంతా సియోల్ లో పర్యటించి ఏం చేస్తారని, ఇదంతా ప్రజల సొమ్మును వృథా చేయడమేనంటూ మల్లన్న మండిపడ్డారు. కొరియా ప్రభుత్వాన్ని అడిగితే వారే ఓ వీడియో తీసి పంపేవారన్నారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అమలులో భాగంగా సియోల్ లోని చంగ్ ఏ చంగ్ నది సుందరీకరణ జరిగిన తీరును అధ్యయనం చేసేందుకు మంత్రులు, అధికారులు, జర్నలిస్టులతో కూడిన బృందాన్ని కొరియా పర్యటనకు పంపించింది. ఈ బృందంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సహా అధికారులు,పలువురు జర్నలిస్టులు ఉన్నారు. వారంతా ప్రస-్తుతం సియోల్ పర్యటనలో ఉన్నారు. కాగా చంగ్ ఏ చంగ్ నది అధ్యయనం కోసం కొరియాకు ప్రభుత్వం ప్రత్యేకంగాబృందాన్ని పంపించడాన్ని స్వతహాగా జర్నలిస్టు కూడా అయిన కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న తప్పుబట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అటు ఇదే అంశంపై బీఆర్ఎస్ కూడా ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కాంగ్రెస్ మద్దతుతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటికీ మల్లన్న తరుచూ ప్రభుత్వ విధానాలపై విమర్శలు సంధిస్తున్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపైన, జీవో 29, బీసీ రిజర్వేషన్లు వంటి పలు అంశాలపై మల్లన్న ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు.అధికార పార్టీ ఎమ్మెల్సీగా ఉండి మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తుండటం వెనుక కారణలేమిటన్నది చర్చనీయాంశమైంది.

## పెండింగ్‌లో ఉద్యోగుల ఐదు డీఏలు

మొదటిపేజీ తరువాయి..

5 డీఏలను చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. జీఓ నం.317తో రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులందరికీ సత్వరమే న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగదు రహిత వైద్య సేవలు అందించేలా కొత్త ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై మంత్రివర్గం చర్చించి పెండింగ్ సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. నగదు రహిత హెల్త్ స్కీమ్‌ను అమలు చేసి గతంలో ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

# వ్యాపారాల కోసం తెలంగాణకు రావద్దు

- ఏపీ పొలిటీషియన్స్‌కు టీలీడర్స్ వార్నింగ్!
- తెలంగాణ నేతల లేఖలను పట్టించుకోని టీటీడీ
- తిరుమలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్, ఎమ్మెల్సీ వెంకట్ ఆగ్రహం

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :




తిరుమల శ్రీవారి దర్శనాలకు తెలంగాణ నేతలు ఇచ్చిన సిఫార్సు లేఖల్ని టీటీడీ అనుమతించక పోడం పై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్లను పరిగణన లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమలలో తెలంగాణ నాయకులపై ఎందుకంత చిన్నచూపని ప్రశ్నించారు. ఏపీ నేతలు తెలంగాణలో వ్యాపారాలు చేసుకోవడం లేదా? అని ప్రశ్నించారు

**తిరుమలలో ఎమ్మెల్యే అనిరుద్, ఎమ్మెల్సీ వెంకట్ డిమాండ్!**

తిరుమల శ్రీవారి దర్శనంలో తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ప్రియారిటి ఇవ్వాలన్న డిమాండ్ బలపడుతోంది. తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్ల తో తిరుమలకు వచ్చే తెలంగాణ ప్రజలను గౌరవించాలని ఆ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పట్టుబడుతున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల లేఖలను స్వీకరించని టీటీడీ తీరును తప్పు పడుతున్నారు తెలంగాణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ తిరుమలలో ఈ మేరకు స్పందించారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల లెటర్లతో శ్రీవారి దర్శనం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఒకే తీరు రేర్ సీన్!

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నగా మారింది. ఇలాంటి వేళ ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లి జిల్లా పెదగొలుగొండపేట గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన అనూహ్య రీతిలో జగన్ ప్రస్తావన తీసుకొచ్చారు. జగన్ అసెంబ్లీకి వచ్చి నాకు నమస్కారం పెడితే చూద్దామని ఉంది. కానీ రాలేదు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలకైనా మాజీ సీఎంజగన్ రావాలి అంటూ తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇదంతా చూస్తే రోటీన్ కు భిన్నంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని విపక్ష నేతలు వ్యవహరిస్తున్నారని చెప్పాలి. తెలంగాణలో విపక్ష నేత రావాలని సీఎం రేవంత్ అదే పనిగా అడుగుతుంటే తాజాగా ఏపీలో అసెంబ్లీ స్పీకరే స్వయంగా ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వస్తే చూడాలని ఉందని చెప్పటం చూస్తే ఇదో రేర్ సీన్ గా చూడక తప్పదు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎల్లిపోతారా?!

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించడం కూడా ఆయన పార్టీ పట్ల ఎంత విసుగు చెందారో? అర్థ-మవుతుంది. జీవన్ రెడ్డి సీనియర్ నేత కావడంతో ఆయన కాంగ్రెస్ నుంచి వైదొలిగితే ఆ ప్రాంతంలో పార్టీకి పెద్ద షాక్ అని చెప్పాలి.

**ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ పార్టీలోకి వచ్చిన తర్వాత అసహనం?**

గతంలోనే జీవన్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి ఆయనలో అసహనం కట్టలు తెంచుకుంటోంది. పార్టీ తనకు అన్యాయం చేస్తుందన్న భావనకు వచ్చారు. అప్పుడే రాజీనామాకు సిద్ధపడిన జీవన్ రెడ్డి హైకమాండ్ పెద్దలు సముదాయించారు. ఢిల్లీకి పిలిపించి మరీ శాంతింప చేశ-ారు. మంత్రి పదవి కూడా దక్కకపోవడంతో జీవన్ రెడ్డి చాలా కాలం నుంచి అసంతృప్తితో ఉన్నారు. తనకు మంత్రి పదవి రాకుండా కావాలనే కొందరు అడ్డుకుంటున్నారని ఆయన గాంధీభవన్ కు రావడం కూడా ఇటీవల కాలంలో తగ్గించారు. పార్టీలో కూడా యాక్టివ్ గా కనిపించడం లేదు.

**అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత పార్టీ నేతలకు అన్యాయం**

అయితే ఈ నేపథ్యంలోనే జీవన్ రెడ్డి కఠిన నిర్ణయం తీసుకోవాలని సిద్ధమయినట్లు తెలిసింది. తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమ పార్టీ కాంగ్రెస్ నేతలకు న్యాయం జరగకపోగా, తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డిని హత్య చేయడాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఇక పార్టీలో ఉండి కూడా వేస్ట్ అన్న నిర్ణయానికి వచ్చారు. పార్టీలో కొనసాగడం కంటే క్విట్ అవ్వడమే మేలన్న అభిప్రాయానికి వచ్చారు. అధికారంలో ఉండి కూడా ఇలా తన వాళ్లను హత్యచేస్తుంటే చూస్తూ ఎలా ఊరుకుంటానని ఆయన ప్రశ్నిస్తున్నారు. గతంలో సంజీవ్ కుమార్ ను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేర్చుకున్నప్పుడు కూడా మంత్రులు వెళ్లి కొంత శాంతింప చేశారు. ఈసారి అలా కాకుండా ముందు రాజీనామా చేసేసి ఆ తర్వాత భవిష్యత్ నిర్ణయాన్ని ప్రకటించాలని జీవన్ రెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది.

## తగ్గని రేవంత్ దూకుడు!

మొదటిపేజీ తరువాయి..

పెరిగాయి. జీవవైవిధ్యం పెరిగింది. మూసీని కూడా ఇలా ప్రక్షాళించి సుందరంగా తీర్చిదిద్దాలని నదికి పునరుజ్జీవం కల్పించాలనేది తెలంగాణ సీఎం ఆలోచన. ఈ ప్రాజెక్టుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించింది.

**మూసీ కాంట్రాక్టు రాఘున కన్‌స్ట్రక్షన్స్‌కేనని ప్రచారం?**

అయితే మూసీ పునరుజ్జీవం కోసం ప్రభుత్వం కొన్ని కాంట్రాక్టు సంస్థలకు అప్పగించే అవకాశం ఉంది. అయితే ఈ ప్రాజెక్టును రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవకన్ ‌స్ట్రక్షన్స్ అప్పగిస్తారనే ప్రచారం సాగుతోంది. దీనికి కారణం సోమవారం దక్షిణ కొరియా రాజధాని సియోల్లో మంత్రులు, అధికారుల బృందం పర్యటించింది. సియోల్ నగరంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ఎమ్ఏపీఓ రిసోర్స్ రికవరీ ప్లాంట్ను మంత్రులు, అధికారులు సందర్శించారు. అనంతరం చియంగ్యూ నదిని ప్రజాప్రతినిధుల బృందం సందర్శించింది. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు కోసం సియోల్లో యాన్, చీయంగ్యూ నదుల అభివృద్ధి ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం అధ్యయనం చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సియోల్లో మంత్రులు, అధికారులు పర్యటిస్తున్నారు. బృందంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ , ఎంపీ చామల కిరణ్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, నగర మేయర్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ, మూసీ రివర్ ఫ్రంట్ అధికారులు ఉన్నారు.

# నక్సలిజానికి నయీమ్.. రాజకీయాలకు బిష్ణోయ్..



## నయీముద్దీన్ అలియాస్ నయీమ్



నయీముద్దీన్ అలియాస్ నయీమ్ ఈ పేరు చెబితే తెలుగు రాష్ట్రాలలో తెలియని వ్యక్తులు లేరని చెప్పవచ్చు. ఏ నక్సలైట్ ఉద్యమం నుండి తన ప్రస్థానం మొదలు పెట్టారో అదే ఉద్యమాన్ని ఉక్కుపాతర వేసేందుకు నరహంతక నయీమ్ గా అవతారమెత్తిన తీరు పై కథలు కథలుగా చెప్పుకోవడం నేటికి కనిపిస్తుంది. సమసమాజం కోసం అని త్యాగాల బాటలో సాగె ఉద్యమకారులే కొందరు నయీమ్ కుటుంబ సభ్యులు మరి ముఖ్యంగా అయిన సోదరి పట్ల వ్యవహరించిన తీరుకు ప్రతీకారంగా ఉద్యమానికి వ్యతిరేకంగా నిలబడి యుద్ధం చేసారు. ఈ యుద్ధానికి యుద్ధ శంఖం పూరించింది ముమ్మాటికీ అప్పటి ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు అనేది తేటతెల్లం. గీతగీసుకున్న హక్కుల గుండెల మీద గుదిబండగా మరి పౌర హక్కుల సంఘం నాయకులను కావచ్చు నక్సలిజం అనుభవంతో జనజీవన స్రవంతిలోకి వచ్చి ఖద్దరు రాజకీయాలకు కేంద్ర బిందువుగా నిలిచిన వారిని కావచ్చు, షెల్టర్ జోన్ కోసం వచ్చిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టుల వరకు నలభై మందికి పైగా హత్యలును చేసినట్లు నయీమ్ పై ఆరోపణలు లేకపోలేదు. మావోయిస్టులు తమ అవసరాల కోసం బెదిరింపులకు పాలుపడుతు కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు ప్రముఖులు నుండి డబ్బులు తీసుకున్నట్లుగా నయీమ్ తన అవసరాలకు మించి దౌర్జన్యంగా బెదిరింపులకు పాలుపడి ఆస్తులను సమకూర్చుకున్నారు. అదే క్రమంలో అవినీతి అధికారులకు బంగారు గుడ్డు పెట్టె బతుగా నయీమ్ మారారు. నక్సలిజంలో అడవి బాట పట్టి పి.హెచ్.డి చేసి తిరుగు మోహం పట్టిన వారికి రాజకీయ పార్టీలు గుర్తింపు ఇచ్చి పెద్దపీట వేస్తున్న తరుణంలోనే నయీమ్ అరాచకాలకు అంతు లేకుండా పోయింది. ఈ క్రమంలోనే అధికారంలోకి రావడం అందుకోసం ప్రజలు నిరుద్యోగుల నుండీ వచ్చిన సంపూర్ణమైన మద్దతు పోరాటాలను అందిపుచ్చుకున్న సో కాల్డ్ వ్యక్తులు, మావోయిస్టులు కలిసి అర్బన్ మావోయిస్టులను రాజకీయ నేతలగా తయారు చేయడంలో రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించింది. అలా అధికారంలోకి వచ్చిన సానుభూతి పర-ులైన రాజకీయ ముసుగు ధరించిన నాయకులు నయీమ్ ను ఎన్ కౌంటర్ చేపించడం అనంతరం నయీమ్ అక్రమ ఆస్తులను అనవాలు లేకుండా సొంతం చేసుకోవడం జరిగిపోయిందని ఆరోపణలు ఉన్నాయి. కులమతాలకు అతీతంగా నడుచుకున్న నయీమ్ బ్రతికి ఉండి ఉంటే రెండు దశాబ్దాల క్రితమే తన జీవిత చరిత్ర ప్రపంచానికి తెలిసి ఉంటే ఎందరో యువకులు మావోయిజం వైపు వెళ్లే అవకాశం లేకుండా పోయేది అని యువత నుండి మాటలు లేకపోలేదు. అంతేకాకుండా ఇటీవల మావోయిస్టుల చేతిలో దారుణ హత్యకు గురైన పల్లెపాటి రాధ అలియాస్ నీల్సో వంటి వారు తాము నమ్ముకున్న ఉద్యమానికి సమీదగా మరే పరిస్థితి వుండేది కాదు ఏమో అనే అనుమానాలు నేటి య-ువతను మరోసారి ఆలోచింపజేయడం కనిపిస్తుంది. ఏ ఉద్యమాన్ని నమ్ముకొని ఓ అడ బిడ్డ తన బంగారు భవిష్యత్తును వదులుకొని అరణ్య సావాసం చేసిందో ఆ ఉద్యమకారులే ఒంటరి ఆడ బిడ్డను హత్య చేసి భారత మాత స్వేచ్ఛ స్వాతంత్ర్యం గురించి మాట్లాడటం తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే చెల్లుతుంది.

## లారెన్స్ బిష్ణోయ్...




బాబా సిద్దిక్ హత్యతో లారెన్స్ బిష్ణోయ్ పెరు ఇప్పుడు దేశవ్యాప్తంగా వినిపిస్తోంది. పంజాబ్ ఫిరోజ్‌పూర్ జిల్లాలోని (ప్రస్తుతం ఫజిల్కా జిల్లా ) దూతారావాలి అనే గ్రామంలో సంపన్న కుటుంబంలో లారెన్స్ జన్మించారు. లారెన్స్ తండ్రి హర్యానాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం వైపు వెళ్ళారు. లారెన్స్ బిష్ణోయ్ అసలు పేరు బాల్కరన్ బ్రార్ పాఠశాల విద్యార్థి సమయంలోనే లారెన్స్ బిష్ణోయ్ గా పెరు మార్చుకున్నాడు. బిష్ణోయ్ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు అబో హర్ అనే చిన్న పట్టణంలోనే చదువుకున్నాడు. చండీగఢ్ కు వెళ్లి డీఏవీ కాలేజీలో చేరడం యూనివర్సిటీ క్యాంపస్ స్టూడెంట్స్ కౌన్సిల్ లో చురుగ్గా పాల్గొనడం విద్యార్థుల నడుమ చోటుచేసుకున్న మనస్పర్ధలు చిన్న చిన్న వివాదాలకు లారెన్స్ ప్రత్యర్థి వర్గానికి స్థానిక రాజకీయ పార్టీల నాయకులు మద్దతు పలుకుతూ లారెన్స్ పై ఉక్కుపాదం మోపుతూ తీవ్ర నిర్బంధాన్నికు గురి చేసారు. విద్యార్థి రాజకీయాల్లో రాజకీయ నాయకుల మితిమీరిన జోక్యం కారణంగా లారెన్స్ తనను తాను రక్షించుకోవడానికి గ్యాంగ్ స్టర్ గోల్డీ బ్రార్ ను కలుసుకోవడం ఆర్థికంగా బలంగా నిలబడేందుకు నేరాల దిశగా అడుగులు వేశారు. యూనివర్సిటీకి వచ్చే వరకు అందరితో కలిసి ఉంటూ ప్రేమాను రాగాలు స్నేహానికి స్నేహంగా ఉన్న బిష్ణోయ్ కు తీరని నష్టం రాజకీయా నాయకుల మితి మీరిన జోక్యం వల్ల జరిగింది అనేది బిష్ణోయ్ వర్గం ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో బిష్ణోయ్ ప్రత్యర్థులు పలువురు నాయకుల పై తిరగబడిన తీరు మాఫియా సామ్రాజ్యం వైపు మరలించాయి. బిష్ణోయ్ పై హత్యలు, దోపిడీ, మోకాతో సహా రెండు డజన్లకు పైగా క్రిమినల్ కేసులు నమోదు కాగా కొన్ని కేసులు నిర్దోషిగా కొట్టివేయబడ్డాయి. ధైర్య సాహసాలకు ప్రతిబింబం, భారతమాత ముద్దు బిడ్డ షాహిద్ భగత్ సింగ్ ఫోటోలతో కూడిన టి షర్ట్స్ ధరించి అట్రాక్షన్ గా నిలిచిన లారెన్స్ బిష్ణోయ్ వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున చక్కర్లు కొడుతున్నాయి. దేశ యువతను నిరంతరం ప్రేరేపించే భగత్ సింగ్ ఫోటోలతో కనిపించే లారెన్స్ నిజమైన దేశ భక్తుడు అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కుల సంఘాలు శాసిస్తున్న కాలంలో బిష్ణోయ్ తెగ తమ పవిత్రమైన నమ్మకం కోసం నిలిచిన లారెన్స్ ను ఎంతగానో అభిమానిస్తున్న వారు లేకపోలేదు. బిష్ణోయ్ కృష్ణ జింకలను ఇతర వన్యప్రాణులను రక్షించడం తమ ఆరాధ్య దైవానికి సేవ చేయడంతో సమానంగా భావిస్తారు. జింకను చంపిన నేరంలో నటుడు సల్మాన్ ఖాన్ ధర్మాసనం నుండి తప్పించుకున్న తమ ధర్మం నుంచి తప్పించుకోలేడని చెపుతూ తమ దైవం ముందు క్షమాపణ చెప్పాలని లేని యెడల చంపుతాం అంటూ బిష్ణోయ్ హెచ్చరికలు చేయడం తెలిసిందే. కళాశాల నుండే రాజకీయ శక్తుల అణచివేతకు గురవుతున్న బిష్ణోయ్ రాజకీయ పార్టీలు నాయకుల పై ప్రతీకారంతో రగిలిపోతున్నా సమ-యంలోనే ప్రముఖుల హత్యల పరంపర సాగుతుంది. డి కాంపిణి అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీం కావచ్చు ఇప్పుడు లారెన్స్ బిష్ణోయ్ కావచ్చు వీరిద్దరూ సాధారణ పోలీస్ కుటుంబం నుండి వచ్చిన వారు కావడం యాదృచ్ఛికం. నాలుగు రాష్ట్రాలకు విస్తరించిన లారెన్స్ మాఫియా కార్యకలాపాలకు 700 మందికి పైగా షార్ప్ షూటర్స్ ఇప్పుడు దేశ అంతర్గత భద్రతకు సవాల్ గా మారిన తరుణంలో లారెన్స్ బిష్ణోయ్ ముఠా కార్యకలాపాలకు చెక్ పెట్టె లక్ష్యంగా పలు జాతీయ భద్రత వ్యవస్థలు రంగంలోకి దిగాయి. ఇందులో ముఖ్యంగా కౌంటర్ ఇంటలిజెన్స్ ఢిల్లీ స్పెషల్ సెల్ ఈ శాఖ నీతి నిజాయితీ త్యాగానికి సజీవ సాక్ష్యం. ఇది కేవలం ప్రధానమంత్రికి కేంద్ర హోంమంత్రితో పాటుగా వారి ఆధీనంలో ఉండే నలుగురు లేదా ఐదుగురు వ్యక్తులకు మాత్రమే దీని కార్యకలాపాల గురించి తెలుస్తోంది. రహస్య ఏజెన్సీగా పని చేయడంతో పాటు నేర సామ్రాజ్యలను కూకటి వేల్లతో తొలిగించడంలో స్వేచ్ఛగా ముందుకు వెళ్తూ ధర్మ పరిరక్షణ కోసం నిజానిజాలను ధర్మాసనం ముందు పెట్టె నిజాయితీ వ్యవస్థ ఢిల్లీ స్పెషల్ సెల్ కు సెల్యూట్..

**- అనిల్ భగత్**
**జర్నలిస్ట్, జాతీయవాది.**

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 23-10-2024





## సిహెచ్ఓ మంత్రు నాయక్ ఆధ్వర్యంలో ఇంద్రధనస్సు, ఫీవర్ సర్వే



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 22.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో నీ సబ్ సెంటర్ నందు సి.హెచ్.ఓ మంత్రు నాయక్ ఆధ్వర్యంలో మిషన్ ఇంద్రధనస్సు, సర్వే మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.హెచ్.ఓ.మంత్రు నాయక్మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి రెండవ విడత ఫీవర్ సర్వే నిర్వహించి, జ్వర పీడితులను గుర్తించాలని, ఎప్పటికప్పుడు వివరాలను తెలియజేయాలని అన్నారు. సబ్ యూనిట్ అధికారి సి.హెచ్. రమేష్ బాబు మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే, మరియ వెక్టార్ కంట్రోల్ యాప్ నందు ఇష్యులు రైస్ చేయాలని తెలియజేశారు. హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సైకిల్ సెల్ కార్డులు ఇంకా డిస్ట్రిబ్యూట్ చేయని వారు త్వరగా డిస్ట్రిబ్యూట్ చేయాలని కోరారు. మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహనకల్పించారు. ప్రతి ఒక్కరూ దోమల కొట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. ఇంటి ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండాచూడాలని, ఏ.ఎన్.ఎం. లకు సూచించారు. అనంతరం గోడ ప్రత్తులను, కర్ర పత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్. వెంకటేశ్వర్ రెడ్డి, ఏ.ఎన్.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

## జంగిల్ సఫారీలో కనిపించిన పెద్దపులి





పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 22.

పెద్ద దోర్నాల మండలం తుమ్మలబైలు చెంచు గిరిజన గ్రామం సమీపంలో గల జంగిల్ సఫారీలో కనిపించిన పెద్దపులి. ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, శ్రీశైలం ఘాట్ రోడ్ లోని తుమ్మలబైలు చెంచు గిరిజన గ్రామము సమీపంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీలో పెద్దపులి స్వేచ్ఛగా సంచరిస్తూ కనిపించింది. జంగిల్ సఫారీ పర్యటనలో ఉన్న గుజరాత్ వాసులు తమ సెల్ ఫోన్ లో పెద్దపులిని చిత్రీకరిస్తూ సరికొత్త అనుభూతిని కి లోనయ్యారు. పెద్దపులిని చూసిన ప్రజలు ఎంతో ఆనందంతోకలిగి ఉన్నారు.

## జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్‌కి స్వాగతం తెలియజేసిన కూటమి ఎమ్మెల్యేలు

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

ఏలూరు జిల్లాకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, రాష్ట్ర ఆహార పౌర సరాఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్‌కి పోలవరం నియోజకవర్గం తరుపున స్వాగతం తెలియజేస్తూ, ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు .ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా కూటమి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి, పాల నకు సంబందించిన అంశాలు మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లిన కూటమి శాసన సభ్యులు.

## అంగన్వాడి సెంటర్లలో కరెంటు ఫ్యాన్‌లు లేక చిన్న పిల్లలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో ఫ్యాన్, కరెంటు సరఫరా లేక చిన్న పిల్లలు బాలింతలు గర్భిణీ స్త్రీలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారని ఫ్యాన్, ట్యూబ్ లైట్లు ప్రభుత్వం పంపిణీ చేసిన ఇచ్చిన వాటిని బిగించడంలో అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉన్నారని నవాబుపేట్ మండలం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఫ్యాన్ ను అధికారులకు చూపించడం కొరకు బిగించారు తప్ప ఫ్యాన్ ఎలా తిరుగుతుందో కావాల్సిన విద్యుత్ సరఫరా మరిచిపోయారని అన్నారు. మండల అధికారులు కూడా పర్యవేక్షించకపోవడం ప్రభుత్వం ఇచ్చిన ఫ్యాన్లు ట్యూబ్ లైట్ వెలుగుతున్నాయా లేదా అని కూడా పరిశీలన చేయలేకపోతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లేనిది అంగన్వాడి సెంటర్లో ఎలా ఫ్యాన్ తిరుగుతదో ఆలోచించాలని గ్రామస్తులు తెలిపారు. అన్నీ ఉన్న విద్యుత్ సరఫరా లేకపోవడంతో మొదటి స్థితి అంగన్వాడీ సెంటర్లో నెలకొంది అన్నారు. మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి నెలకొంటే గ్రామాలలో ఇంకెలాంటి పరిస్థితి ఉందో సంబంధితా అధికారులు ఒకసారి ఆలోచించాలి అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ కు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కోరారు.

## సైబర్ నేరంకు గురైతే గంటలోపే సమాచారం అందించండి

- జిల్లా ఎస్పీ బిందు మాధవ్ , ఐపిఎస్
- కర్నూలులోని ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ అధ్యాపకులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ
- యువతను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలి





కర్నూలు జిల్లా నీలగిరి వార్త (22 అక్టోబరు)

కర్నూలు జిల్లా అనవసర లింకులు క్లిక్ చేయవద్దని హానీ ట్రాప్ మీ అబ్బాయి కిడ్నాప్ అని కొరియర్ వచ్చిందని లాటరీ తగిలిందని డిజిటల్ అరెస్టు పేరుతో వీడియో కాల్స్ చేస్తూ సైబర్ నేరగాళ్ళు పలు మోసాలకు పాల్పడుతున్నారని జాగ్రత్త గా ఉండేవిధంగా విద్యార్థులకు అవగాహన చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరి యంలో కర్నూలులోని వివిధ ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు పలు సూచనలు, సలహాలు చేశారు ఎమైనా సమస్యలు వచ్చినప్పుడు పోలీసులు ఎలా స్పందిస్తున్నారన్న విషయాల గురించి జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు కళాశాలల వద్ద విద్యార్థులు సైలెన్సర్ లేకుండా బైక్ లు నడపడం, ట్రాఫిక్ సమస్యలు సిసి కెమెరాలు, కళాశాలల వద్ద పోలీసు గస్తీ వంటి విషయాల గురించి ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ అధ్యాపకులు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీకి విన్నవించారు. ఈ సమస్యల పై జిల్లా ఎస్పీ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ యువత పాత్ర సమాజంలో చాలా ప్రాధాన్యత కలిగి ఉందన్నారు విద్యార్థులకు మనం ఏమి నేర్పితే వాళ్ళు అది నేర్చుకుంటారన్నారు వారు భవిష్యత్తు పై దృష్టి సారించాలన్నారు వారి పై ఆధారపడ్డ తల్లితండ్రుల గురించి ఆలోచించే విధంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా చేయాలన్నారు యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి నడవడిక పైనే వారి జీవితం ఆధారపడి ఉందన్నారు. యువతను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు మైనర్లు నిర్లక్ష్యంగా అతివేగంగా బైక్ లు నడపడం,రోడ్డు ప్రమాదాలలో చనిపోవడం డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా బైక్ నడపడం ట్రిపుల్ రైడింగ్ చేయడం, బైక్ సైలెన్సర్లు లేకుండా అధిక శబ్దం చేస్తూ నడపడం చట్ట రీత్యా నేరమన్నారు బైక్ సైలెన్సర్లు తీసి ఎక్కువ శబ్దం చేస్తూ బైక్ రైడింగ్ చేస్తున్న యువకుల విడియోలు తీసి కర్నూలు జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్ 7777877722 లేదా 9121101100 కు పంపించాలన్నారు. హానీ ట్రాప్ పోర్న్ సైట్లు చూస్తున్నారంటూ బెదిరించి అరెస్టులు లేకుండా ఉండాలంటే ఫైన్ కట్టాలని కొరియర్ పేరు చెప్పి కేసు పెట్టేస్తాం అని లాటరీ తగిలిందని పెట్టుబడులు పెట్టండి డబల్ చేస్తామని, అపరిచితుల నుండి వచ్చే వాట్సాప్ కాల్స్ చేస్తూ వీడియో కాల్స్ చేస్తూ అమాయకులైన ప్రజలను సైబర్ నేర గాళ్ళు సైబర్ నేరాలకు గురిచేస్తున్నారన్నారు జిల్లాలో చాలా మంది ప్రజలు సైబర్ నేరాలకు గురై కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు సైబర్ నేరాల పట్ల ప్రజలు విద్యార్థులు యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు సైబర్ నేరం బారిన పడితే వెంటనే ఒక గంట లోపే 1930 కి సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్,డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు,కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల,ఉస్మానియా కళాశాల,కెవిఆర్ కళాశాల,సెయింట్ జోసఫ్ కళాశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాల కర్నూలు డిగ్రీ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల,సాయిక్రిష్ణ డిగ్రీ కళాశాల, కోల్స్ కళాశాల,చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోలం పిలుస్తుంది






పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 22.

పెద్ద దోర్నాల మండలం చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగుచేసిన కంది. పొగాకు. పత్తి. మిరప. పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పంటల పైన అవగాహన కల్పించామన్నారు. రబి కాలంలో ఆరుతడి పంటల లైన మీ నుము, శనగ, జొన్న, రాగుల. పంటలు సాగు చేయాలని,రైతులకు చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుము కంది పంటలో గూడు పురుగు ఆశించినట్లుగమనించడం జరిగిందన్నారు. ఈ ఆకు చుట్టు పురుగు నివారణకు 5% వేపగింజల కషాయం, 5%ఎశ్రీ% ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని చెప్పామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా25% రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు రైతులకు తెలియజేశామన్నారు. శనగ విత్తనాలు కావలసిన రైతులు సంబంధించిన రైతు సేవ కేంద్రం నందు నమో చేసుకోవాలని అన్నారు. రైతు సేవ కేంద్రం ద్వారా యూరియా, 14:35:14:, 28:28 ఎరువులు కూడా పంపిణీ చేస్తున్నట్లు రైతులకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఐ. ఏ. ఓ.వెంకటేశ్వర్లు, వి.ఏ.ఏ. రాజేంద్రప్రసాద్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ షాక్ టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు నాయకులు



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (22 అక్టోబర్)

ఎమ్మిగనూరు పట్టణం ఎమ్మెల్యే బీవీ సమక్షంలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు నాయకులు . కూటమి అంటే అభివృద్ధిరాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని సూపర్ సెక్స్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్లు సరోజ, వహిద్, స్వాతి,వైసీపీ సోషల్ మీడియా నాయకులు మన్సూర్ బాషా, జహీర్, వినయ్ లతో మాజీ కౌన్సిలర్ వహబ్ తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో ఉమ్మడి కుటుంబంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి కౌన్సిలర్లు పార్టీలో చేరడం సంతోషకర మన్నారు. గత ఐదేళ్ల నుండి టిడిపి పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలు ఉన్నారని వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా పార్టీలో మోసం చేయాలని మోసపూరిత డ్రామాలు చేసిన వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. వైసీపీలో కౌన్సిలర్లు వార్డులో ఒక పైపు కూడా వేసుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు కనీసం ఒక వ్యక్తికి సహాయం చేసిన పాపనా పోలేదన్నారు ఆఖరికి స్థానిక సంస్థల నిధులు కూడా మాజీ సీఎం జగన్ గందరగోళ పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి కష్టపడిన నిజాయితీ కార్యకర్తలకు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఏరోజు మర్చిపోడని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి అజెండాతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో వార్డుల్లో అభివృద్ధి చేసుకోలేక పోయారని కౌన్సిలర్లు వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తాను నెరవేరుస్తానని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు పార్టీలో చేరిన వారి పార్టీ అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విదంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో వార్డులో ఎటువంటి అభివృద్ధి చేసుకోలేక పోయారన్నారు పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం : సార్డ్స్ సంస్థ ఏపీఎం మందా మరియబాబు

చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం మంత్రునాయక్...

వీరభద్రాపురం, గంజివారిపల్లి సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు...






ఎర్రగొండపాలెం, నీలగిరి వార్త:

మంగళవారం నాడు ఎర్రగొండపాలెం మండలంలో గల వీరభద్రాపురం,గంజివారిపల్లి గ్రామాలలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో వీరభద్రపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంత్రునాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి,ఎంపీటీసీ,పంచాయతీ సెక్రెటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్,డిజిటల్ అసిస్టెంట్, విఆర్ఓ, ఏఎన్ఎం, మహిళా పోలీస్,ఆశ వర్కర్,టీచర్,అంగన్వాడీ టీచర్ గ్రామ పెద్దలు, కుల పెద్దలన్ని కలుపుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సార్డ్స్ సంస్థ ఏపీఎం మందా.మరియబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు గ్రామంలో ఉన్నటువంటి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ వారు గ్రామంలో 18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి బాల బాలికలకు రక్షణ కవచనం లాగా ఉండాలని ముఖ్యంగా. బాలలకు "బాలల హక్కుల" గురించి అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని హెచ్ఎం మంత్రు నాయక్ మాట్లాడరూ. అలాగే బాల్యవివాహాలు జరగకుండా సలహాలు సూచనలు ఇచ్చి వారి యొక్క భవిష్యత్తుకి భరోసాగా ఉండాలని బాల్య వివాహం చట్టం 2006 సెక్షన్ 8,9,10 బాల్య వివాహం చేస్తే లక్ష రుపాయలు జరిమానా మరియు 2 సంవత్సరలు జైలు శిక్షలు ఉంటాయి. వీరిలో ముఖ్యంగా అమ్మాయి తల్లి తండ్రులకు,అబ్బాయి తల్లి తండ్రులకు,పెళ్లి కి వచిన్నవాళ్ళకు.కెమెరామేన్ ,పెళ్ళివర్కర్స్ కి అందరికీ శిక్షలు ఉంటాయిన్ని గ్రామాలలో చైల్డ్ మ్యారేజ్ మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా చైల్డ్ మ్యారేజ్ జరిగితే అనేక రకాల అనర్ధాలు జరుగుతున్నాయి వాటిని దృష్టిలో పెట్టుకొని అందరూ బాల్యవివాహాలు జరగకుండా బాధ్యత కలిగి ఉండాలి అని అలాగే బాల కార్మికులు ఉంటే ఆ బాలబాలికలను బడిలో చేర్పించ అవసరం ఉంది అని తెలియజేశారు. అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్ గ్రామంలో ఉన్న పెద్దలు,యూత్ మెంబర్స్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సహాయ కేంద్రంలో లీగల్ అవేర్నెస్ క్యాంపు





**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
జహీరాబాద్ మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో న్యాయ సహాయ కేంద్రంలో లీగల్ అవేర్నెస్ క్యాంపును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా చట్టాలు, బాల్య వివాహాలను అరికట్టడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సఖీ సేవలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని, 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పిఎల్ వి ఈశ్వరమ్మ మహిళలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు జహీరాబాద్ మండలనికి చెందిన దాదాపు 11 మంది లబ్ధిదారులు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని అట్టి బిల్లులతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని ఎమ్మెల్యేని సంప్రదించగా వారు వెంటనే స్పందించి 3 లక్ష 31 వేల 50 రూపాయల విలువ కలిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకొన్న లబ్దిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావు కు, మండల పరిధిలోని బి ఆర్ ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో గొర్రె మృతి



**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 23**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో కరెంట్ షాక్ తో గొర్రె మృతి చెందడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల లో సోమవారం సాయంత్రం ప్రతిరోజు లాగే గొర్రెల మందను పశుగ్రాసం కోసం అడవికి తోలుకొని వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో మద్దిరాల ఎక్స్ రోడ్డులో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ పక్కనే ఏర్పాటుచేసిన మినీ ట్రాన్స్ఫార్మర్ దగ్గర ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో ఒక గొర్రె మరియు కాపలా కుక్క అక్కడికక్కడే మృతి చెందాయి గ్రామస్తుల సమాచారం ప్రకారం మంగళవారం ఉదయం లేటుగా తెలుసుకున్న గొర్రె యజమాని మద్దిరాల గ్రామానికి చెందిన పాక సోమలింగం యాదవ్ ది గా గుర్తించారు అందాద 50వేల రూపాయలు విలువచేసే గొర్రె దానితోపాటు కాపలా కుక్క అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు తక్షణమే విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చి కరెంటును నిలిపివేసి చనిపోయిన గొర్రెను అక్కడ నుండి తొలగించడం జరిగినది ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసి ముందు ముందు మళ్లీ ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు మరియు యజమాని డిమాండ్ చేశారు చనిపోయిన గొర్రెకు విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించి మాకు న్యాయం చేయాలని కోరారు .

## హుగెల్లి అగ్రి లీగల్ ఎయిడ్ రైతు వేదికలో చట్టాలపై అవగాహన సదస్సు.



**- వయో వృద్దుల సంరక్షణ చట్టం గురించి వివరించిన ప్రతీ రైతు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**

**- పాల్గొన్న బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న, ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి**

**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హుగెల్లి అగ్రి లీగల్ ఎయిడ్ రైతు వేదికలో చట్టాలపై అవగాహన సదస్సును బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న, ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి నిర్వహించి రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి వయో వృద్దుల సంరక్షణ చట్టం గురించి వివరించారు. ప్రతీ రైతు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై ఏ సమస్యలున్న ఇక్కడ ఉన్న సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని సూచించారు. రైతులు అడిగిన సందేహాలకు న్యాయవాదులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పారాలీగల్ వాలంటీర్, రైతులు పాల్గొన్నారు.

## సమీకృత భవన సముదాయాన్ని వెంటనే వినియోగంలోకి తేవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు, దుకాణాలు పొందిన వ్యాపారస్తులు**



**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
జహీరాబాద్ పట్టణ నడిబొడ్డున 11 కోట్లతో ప్రభుత్వం నిధులతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్వెజ్ కమర్షియల్ కాంప్లెక్స్ దుకాణాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని కోరుతూ మంగళవారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కి బిఆర్ఎస్ నాయకులు దుకాణాలు పొందిన వారితో కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు నిర్వహించిన వేలం పాటలో పాల్గొని తాము రుసుమును చెల్లించి 20 నెలలు గడుస్తున్న తమకు దుకాణాలు అప్పజెప్పకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దుకాణదారులు వాపోయారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామరవి కిరణ్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీకి ప్రతి నెల కిరాయి రూపంలో వచ్చే ఆదాయం కోల్పోవలసి వస్తుందని అన్నారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు దుకాణాలను అప్పజెప్పి దీపావళి నుండి వారు అట్టి సమీకృత భవన సముదాయంలో వ్యాపారాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కి విన్నవించడం జరిగింది. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ రెండు, మూడు రోజుల్లో దుకాణాలు పొందిన వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహిస్తామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప, నరేష్ రెడ్డి ,సందీప్ లబ్ధిదారులు గొల్ల సుభాష్ ,మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు జహీరాబాద్ మండలానికి చెందిన దాదాపు 8 మంది లబ్ధిదారులు ఆసుపత్రులలో వైద్య%శీ% చేయించుకుని అట్టి బిల్లులతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని ఎమ్మెల్యేని సంప్రదించగా వారు వెంటనే స్పందించి 1 లక్ష 76 వేల రూపాయల విలువ కలిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకొన్న లబ్దిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావు కు, మండల పరిధిలోని బి ఆర్ ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పి ఎ సి ఎస్ చైర్మన్ మచెందర్, మండల పార్టీ జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, సోషల్ మీడియా ఇంఛార్జి విజయ్ రాథోడ్ , బూచినెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గోవింద్ రెడ్డి, మాజి సర్పంచ్ చిన్న రెడ్డి పటేల్, మాజీ ఎంపీటీసీ శంకర్ , షేకపూర్ గ్రామ ఉప సర్పంచ్ మహబూబ్ ఖాన్, నాయకులు కిష్టయ్య శ్రీనివాస్, రాజు, గౌసుద్దిన్ తదితరులు ఉన్నారు.

## డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి 10 మంది బడి బయటి పిల్లలను బడిలో చేర్పించిన సిఆర్పీ అశోక్



**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
జహీరాబాద్ మండలంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గదక్ తండా లో గల పాఠశాలలో 2024-25 విద్య సంవత్సరములకు సున్నా నమోదు ఉన్నందున మండల విద్య శాఖాధికారి, శేఖాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆదేశాను సారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శేఖాపూర్ కాంప్లెక్స్‌కు చెందిన ఎం.అశోక్ సిఆర్పీ గదక్ తండాలో ఇంటింటికి వెళ్ళి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి బడి బయట 10 మంది పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాధ్యాయురాలుకు ఇట్టి 10 మంది విద్యార్థుల యొక్క పూర్తి వివరాలతో పాఠశాలకు తీసుకెళ్లి అడ్మిషన్ చేయించారు. ఇంకా ఆ గ్రామంలో బడి బయటి 5 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం ఉందని, ఉపాధ్యాయురాలు సహకారంతో సర్వే చేసి వారిని కూడా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎం.అశోక్ సిఆర్పీ తెలిపారు.

## మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా సంజీవ రెడ్డి నియామకం



**జహీరాబాద్ నీలగిరి వార్త 22:**
జహీరాబాద్ నియోజకవర్గం మోగుడంపల్లి మండల భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా సంజీవ రెడ్డిని నియమించినట్లు జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు తెలిపారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాణిక్ రావు నూతనంగా ఎన్నుకోబడ్డ నూతన మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డికి స్థానిక క్యాంపు కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం సంజీవ్ రెడ్డి తనపై నమ్మకం తో మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలను కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మోగుడంపల్లి మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,తదితరులు శుభాకాంక్షల తెలియజేసారు.



లింగారెడ్డిపేట్ 11వ వార్డ్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏకగ్రీవం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ బిట్ల సురేందర్ సమక్షంలో ఎర్రోళ్ల ఎల్లు బాబు అధ్యక్షతన 11వ వార్డులోని లింగరెడ్డిపేట్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మర్లు సాయిబాబా మండల ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కుసుల కంటి సాయిలు కోశాధికారి మొగులయ్య పాల్గొన్నరు. అధ్యక్షులు బుజ్జిగారి రమేష్ ఉపాధ్యక్షులు బుజ్జి గారు రాజు బుజ్జిగారి సాయిబాబు కార్యదర్శి రామగళ్ళ భాను సంయుక్త కార్యదర్శి రాపర్తి అశోక్ రామగల రాజు కోశాధికారి గుడ్డోళ్ళ గంగారం సలహాదారులు రొడ్డ సాయిరాం ఈరగల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**దిశ సమావేశంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 22:**
జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల లబ్ది పొందేలా అధికారులు పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి నిర్వహించారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర అంశాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఈఈ హౌసింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జాతీయ రహదారులు, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బ్యాటరీ ఆధారిత వాహనాలను అవసరం, అర్హత ఉన్న దివ్యాంగులకు అందించేందుకు కేంద్ర అధికారులను ఫాలో అప్ చేస్తూ క్యాంపు నిర్వహణ కోసం కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ట్రై సైకిళ్ళ నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పత్తి పంట అధికంగా పండుతూ జిన్నింగ్ మిల్లులు లేని క్లస్టర్లను గుర్తించాలని, అక్కడ సిసిఐ ద్వారా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచారణ నిర్వహించి ఆ నివేదికను నేరుగా జిల్లా కలెక్టర్, ఎంపీకి అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే సిబ్బంది, అధికారులను ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు. సత్తుపల్లి లో మంజూరైన ఆసుపత్రులలో సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు కలెక్టర్ ద్వారా నివేదిక సమర్పించాలని ఎంపీ సూచించారు. జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు. అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఇసుకను సొంత అవసరాలకు ప్రజలు వాడుకునేందుకు గల అవకాశాలను పరిశీలించి అనుమతించాలని ఎంపీ అధికారులను కోరారు. యాసంగి నుంచి పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతుల తరపున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ జిల్లా కలెక్టర్ కు సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా అవసరం ఉన్న అంగన్వాడి భవనాలు, మరమ్మత్తులకు గురైన భవనాల మొదలగు వివరాలను పార్లమెంట్ సభ్యులకు అందించాలని అన్నారు. సుగమ్య భారత్ అభియాన్ క్రింద దివ్యాంగుల కోసం ప్రజా సంచార ప్రదేశాలలో ప్రభుత్వం కల్పించిన ఇన్ ఫ్రా వివరాలను ఆడిట్ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. 5 మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చిన్నారి కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో పిల్లల హెల్ప్ లైన్, డ్రగ్స్ వినియోగం, బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు. జిల్లాలో పండే పంటల ఆధారంగా ఏర్పాటు చేయడానికి అవకాశం గల పరిశ్రమల స్టడీ నిర్వహించామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌళిక వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ కు అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసి, సస్పెన్షన్ కు గురైన హెడ్మాస్టర్ ను అదే పాఠశాలలో ఎలా పోస్టింగ్ ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తన అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని అన్నారు. అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడు తున్నట్లు అన్నారు. సత్తుపల్లిలో మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయి మొదలగు వివరాలను ఆరా తీశారు. పనులు పూర్తి చేయడంలో ఆలస్యంచేస్తున్న కాంట్రాక్టర్ కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎలా అప్పగించారని, సింగల్ టెండర్ ఎలా అనుమతి ఇస్తున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు దారి మధ్యలో రైల్వే లైన్ దగ్గర ఆర్.ఓ.బి లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా బ్రిడ్జి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రాధాన్యతగా భావించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇసుక తరలింపు అవకాశం కల్పించాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ రైల్వే లైన్, ఖమ్మం ఇల్లందు దారిలో రైల్వే లైన్ ఉందని, ఇక్కడ ఆర్.ఓ.బి. లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యుత్ స్తంభాలు అవసరమున్న చోట వేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ కు 50,000 చెక్కు అందజేత



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జే ) శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు రమేష్ సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు శేఖర్ సాగర్ అధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం పి జె ఆర్ స్టేడియంలో మంగళవారం నాడు జరిగింది ఇందులో జర్నలిస్టుల సమస్యలపై అడిగిన ప్రశ్నలకు వివరించారు ఇందులో ముఖ్యంగా సీనియర్ రిపోర్టర్ పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు కు సంబంధించి ఆయన అనారోగ్య సమస్య తో బాధపడుతున్నాడని తెలిసి తక్షణం 50,000, రూపాయలు చెక్కు అందించారు రిపోర్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించి పరిష్కారం చూపేది టి యు డబ్ల్యు జే యూనియన్ మాత్రమే అని అన్నారు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు రమేష్ సాగర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు శేఖర్ సాగర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అనిల్ కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త , రంగారెడ్డి జిల్లా బ్యూరో

22,10,2024 తేదీ రోజున శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని మునుముందు ఉన్నత పదవులు రావాలని పేద ప్రజలకు సేవ చేయాలని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడాలని బీసీల కోసం కృషి చేయాలని కోరుతూ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బిసి ఐక్యవేదిక సంఘాల తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, యువజన నాయకులు రాజు, లవణాచారి, మరియు శేరిలింగంపల్లి అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి అనిల్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శక్తి మేధస్సు వికాసానికి అయోడిన్ ఉప్పు వాడాలి

## ప్రతి మనిషి రోజుకు 5 గ్రాములు మాత్రమే తీసుకోవాలి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ రోహిత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా జీవించాలంటే అయోడిన్ ఉప్పు ఎంతో ప్రాముఖ్యమన్నారు. ఈ అయోడిన్ వల్ల శక్తి మేధస్ మెరుగుదల వికాసానికి దూదపడుతుందన్నారు. అయోడిన్ లేకపోవటం వల్ల గర్భదశలో గర్భస్రావం, మృత శిశువు జననం, అనువంశిక జనన లోపాలు, తక్కువ బరువు కలిగిన శిశువు జన్మించటం, నరాలలో పాల వల్ల మరుగుజ్జుతనం, మానసిక వికాస స్తంభన, చెవిటితనం, మూగతనం, నరాల బలహీనత ఇలాంటి సమస్యలు గర్భ దశలో వచ్చే అవకాశం ఉందన్నారు. శేషవదశలో అవయవ సమన్వయంలో అవకతవకలు, గొంతువాపు, అంగవైకల్యం, గ్రంధి వాపు, యుక్త వయస్సులో జ్ఞాపకశక్తి నశించటం, శరీరక ఎదుగుదలలో లోపం, పెద్దవారిలో థైరాయిడ్ గ్రంధి వాపు ఈ విధంగా సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి మనిషి ఒక రోజుకు 5 గ్రాముల ఉప్పు ఆహారం ద్వారా తీసుకోవాలని చెప్పారు. అధిక మోతాదు వాడకుండా తక్కువ మోతాదులో ఉండకుండా నిర్ణీత పరిధిలో ఆహారం ద్వారా ఈ యొక్క అయోడిన్ ఉప్పును మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రఫీక్, సూపర్వైజర్లు శోభారాణి, సుగుణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే..

**- శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు**

**- టీ ఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు**





శేరిలింగంపల్లినీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 22: తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజే దని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అం దుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్ర వరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు..

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతిష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి,పి లక్ష్మణ్ రావు
సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు. మాభూమి,నీలగిరి వార్త రిపోర్టర్ లక్ష్మణ్ రావు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కారణంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది..

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల మండల విద్యాధికారి కార్యాలయము వెనుక ఉన్న భవిత సెంటర్ నందు శంకరన్ జయంతి కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ జిల్ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరన్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ భవిత సెంటర్ లో ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు మరియు స్టడీ మెటీరియల్స్ (నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, షార్ప్ నర్లు, ఎరేజర్లు మొదలగునవి) పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ “ ఎస్. ఆర్. శంకరన్ గా ప్రసిద్ధిచెందిన సిరిగలత్తూర్ రామనాధన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సిరిగలత్తూరు గ్రామంలో 1934 అక్టోబర్ 22న జన్మించారు. శంకరన్ తండ్రి రైల్వేగార్డుగా పనిచేసేవారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ రాష్ట్రాలకు బదిలీ అయి వెళుతుండటంతో ఆయన చదువు వివిధ ప్రాంతాలలో కొనసాగింది. మద్రాసు లయోలా కళాశాలలో బి.కాం. (ఆనర్స్) చదివారు. మధురైలోని కళాశాలలో కొంతకాలం కామర్స్ లెక్చరర్‌గా పనిచేశారు. ఎస్.ఆర్. శంకరన్ 1957 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. నెల్లూరు జిల్లా కలెక్టరుగా, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేసిన ఆయన 1992లో పదవీ విరమణ చేశారు. పెళ్ళి చేసుకుంటే పేదల కోసం పూర్తిగా పని చేయాలన్న ఆలోచనకు ఆటంకం కలుగుతుందని బ్రహ్మచారిగానే ఉండిపోయారు. సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్‌ను ప్రతిపాదించినా శంకరన్ తిరస్కరించారు. 1987లో నక్సల్స్ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ (అప్పట్లో పీపుల్స్‌వార్) శంకరన్‌ను తూర్పుగోదావరి జిల్లాలో కిడ్నాప్ చేసింది. పేదలు, దళితుల తరఫున గట్టిగా వాదనను వినిపించేవారు. బొగ్గు గనులను జాతీయం చేయడంలోనూ, వెట్టి చాకిరీని నిర్మూలించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఆహారహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. రాష్ట్రంలో పోలీసు ఎన్‌కౌంటర్లు, నక్సల్ ప్రతిహింసల కారణంగా నెలకొన్న పరిస్థితులతో కలత చెందిన ఆయన శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేశారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జరిగిన శాంతి చర్చల్లో ప్రధాన భూమిక పోషించారు. దేశవ్యాప్తంగా ఐటీడీఏల ఏర్పాటులో ప్రముఖపాత్ర పోషించారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసిన కాలంలోనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం మార్గదర్శకాలు మరియు నిబంధనలను రూపొందించారు. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఊపిరి పోశారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు ఎస్సీ ఉప ప్రణాళిక (ఎస్సీఎస్పీ), గిరిజన ఉప ప్రణాళికలకు (టీఎస్పీ) రూపకల్పన చేశారు. సఫాయి కర్మచారి ఉద్యమానికి ముఖ్య నాయకుల్లో ఒకరుగా, తనకు వచ్చే పెన్షన్ డబ్బును దళిత విద్యార్థుల పైచదువుల కోసం వెచ్చించేవారు. వీధిబాలలు, వికలాంగులకు ఆశ్రమాలు నడిపే స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేసేవారు.


ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చూపించారు. వీరి సేవలకు గుర్తింపుగా నెల్లూరు జిల్లాలో శంకరపురం, శంకరన్ నగర్‌లు అనేకం ఉన్నాయి. సాంఘిక సంక్షేమ కార్యదర్శిగా ఉన్న సమయంలో లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో ఉండేవారు. సచివాలయానికి నడిచి వచ్చేవారు. ఆయన మన రాష్ట్రంలో బడుగులకై స్థాపించిన ప్రత్యేక హాస్టళ్ళు, పాఠశాలలు కాలానుకూలంగా సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలుగా



రూపాంతరం చెందాయి. ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధతలు గల %xూూ% అధికారి మరియు సామాజిక కార్యకర్త. ఆయన జీవితం ఎందరికో ఆదర్శం. ఆయన సాంఘిక సంక్షేమానికి చేసిన సేవలకు గాను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ కార్యాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహ ఆవిష్కరణ సత్కారం పొందిన ఏకైక %xూూ% అధికారి ఆయన. నేటి యువ అధికారులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా నీతి, నిజాయితీ, నిబద్ధతలతో ప్రజలకు సేవ చేసి సుపరిపాలనా దక్షులుగా నిలిచి ప్రజా అధికారులుగా జేజేలు అందుకోవాలి” అని కోరారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాలు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణీసాంబశివరావు, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, బాలన్న, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాద పూర్వకంగా జిహెచ్ఎంసి కమీషనర్‌ను కలిసిన పిఏసి చైర్మన్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



జి హెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జి హెచ్ ఎం సి కమిషనర్ ఇలంబరితిని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. చర్చించారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జి హెచ్ ఎం సి కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, వర్షాకాలంలో దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పి ఏ సీ చైర్మన్ గాంధీ జి హెచ్ ఎం సి కమిషనర్ శ్రీ ఇలంబరితి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రోడ్ల పునరుద్ధరణ కై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని,మట్టి రోడ్ల ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్కులు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీలలో విధి దీపాల నిర్వహణ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, తక్షణమే విధి దీపాలు ఏర్పాటు కు నిధులు మంజూరు చేయాలని , అవసరమైన విధి దీపాలను ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. దీని పై జి హెచ్ ఎం సి కమిషనర్ ఇలంబరితి సానుకూలంగా స్పందించడం జరిగినది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలియచేసారు.అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలియచేసారు.

# జిల్లా గ్రంథాలయ అభివృద్ధి కొరకు కృషి

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో గ్రంథాలయ శాఖలను పరిశీలించి వాటి అభివృద్ధి కోసం ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు రాజేష్ రెడ్డి పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ ఖాళీలను భర్తీ చేయడం కొరకు సీఎం రేవంత్ రెడ్డితో, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రంథాలయానికి రావలసిన పనులను వసూలు చేయుటకు జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులతో బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుని ప్రణాళికను సిద్ధపరిస్తామని తెలిపారు. గ్రంథాలయ శాఖలు తాండూర్, బొంరాస్పేట్ నూతన భవన నిర్మాణానం పరితగతిన చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. దౌల్తాబాద్ గ్రంథాలయాన్ని త్వరలోనే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తామన్నారు. పాఠకులకు పఠణ మందిరాలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వికారాబాద్ గ్రంథాలయంలో పాఠకుల కొరకు బాత్రూమ్, ఫ్యాన్లు, కుర్చీలు మౌలిక వసతులు ఉండే విధముగా ప్రయత్నం చేస్తామన్నారు.భవననిర్మాణం, మరమ్మత్తులు, పత్రికా బిల్లులు, విద్యుత్ బిల్లు, పార్ట్ టైం వర్కర్ల వేతనాలు, పార్ట్ టైం స్వీపర్ చార్జెస్, ఫర్నిచర్, పుస్త కాలు గ్రంథాలయంకు కావలసిన ఏ వస్తువైనా గ్రంథా ల యం నిధుల నుంచే ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 16 గ్రంథాలయాలకు సొంత భవనం ఉన్నాయని, రెండు గ్రంథాలయాలకు భవనాలు నిర్మించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# అసెంబ్లీ బిఎస్పి అధ్యక్షునిగా సొంటె శ్రీనివాస్



షాద్ నగర్ నీలగిరి వార్త

కేశంపేట మండలంలోని కాకునూరు గ్రామానికి చెందిన సొంటె శ్రీనివాస్‌ని బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్ , జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కాటేపాక రమేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గంలోని సీనియర్ మరియు ముఖ్యమైన నాయకులతో షాద్నగర్ నియోజకవర్గంలోని స్థానిక కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, సొంటె శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూ తనంగా నియమితులైన బిఎస్పి షాద్నగర్ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, నాకు ఈ పదవి రావడానికి కారకులైన రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీకి, నియోజకవర్గ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పి లింగం , గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదిపాక ఆశీర్వాదం, గాదెపాక మోజెస్, తుప్పరి కుమార్, ఎర్రోళ్ల కృష్ణ, దోమ హరికుమార్, శివగల ఆంజనేయులు, కొండేటి మహేందర్, కొండేటి శరత్, నీరటి రాజు, మొగిలిగిద్ద జయప్రకాష్, దొడ్డి చందు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల దాడులు

## -ఏడు మంది పేకాటరాయల అరెస్ట్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ జిల్లా పరిధిలోని వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ టాస్క్ ఫోర్స్,పోలీసు అధికారులు కొంపల్లి గ్రామంలో ఓ ఫామ్ హౌస్ పై దాడి చేసే పేకాట ఆడుతున్న ఏడు మంది సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 19250 రూపాయలు, ఆరు మొబైల్ ఫోన్లు, ఒక కారు, రెండు మోటార్సైకిలను స్వాధీనం చేసుకుని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది.

## జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శికి ఘనంగా నివాళులు







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా పట్టణ స్వర్ణకార సంఘం భవనంలో సంతాప సభ ఏర్పాటులో స్పీకర్ పోచారం శ్రీనివాస్ సన్నిహితులు మరియు జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి రామాచారి సంతాపసభలో పాల్గొని తను జిల్లా స్వర్ణకార సంఘానికి చేసిన సేవలను గుర్తుచేసుకోని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మంగళవారం జరిగిన అవుసుల రామాచారి సంతాప సభలో పాల్గొన్న వారు కామారెడ్డి జిల్లా స్వర్ణకార సంఘం అద్యక్షులు కంసాలి ప్రహ్లాదాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రాజమౌళి, కామారెడ్డి పట్టణ అద్యక్షులు చిలముల చక్రం, గవ్వలపల్లి శ్రీనివాస్, డి. బ్రహ్మం, ముత్యాల ప్రభాకర్ చారి, మర్కంటి పి.శ్రీనివాస్, డి.చక్రపాణి, మోటుకూరి చంద్రశేఖర్,కోడిమెల శ్రీధర్ చారి, శేషు కుమార్ , కేశవులు, విష్ణుకుమార్, బోట్టు శ్రీనివాస్ తదితర సంఘ సబ్యులు పాల్గోన్నారు.

## పట్టణ వాహనదారులకు జిల్లా పోలీస్ వారి సూచనలు

**వేములవాడ పట్టణ పరిధిలో పలు జంక్షన్ ల వద్ద ఆటోమేటిక్ కెమెరాలు కలవు తస్మాత్ జాగ్రత్త.**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో హెల్మెట్ లేకుండా రాంగ్ రూట్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ చేసిన సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన ఈ ఆటోమేటిక్ కెమెరాల ద్వారా ఫోటోలు తీసి జరిమానా విధించడం జరుగుతుంది వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తప్పని సరిగా హెల్మెట్ దరిస్తూ పోలీస్ వారికి సహకరించాలి స్వీయ రక్షణతో పాటు కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ దరించండి అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మీ తలకు హెల్మెట్ మాత్రమే రక్షణ ఇవ్వగలదు రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెంట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చు ప్రమాదాలు చెప్పి రావు మన మీద మన కుటుంబం ఆధారపడి ఉంటుంది ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి అని పోలీస్ అధికారులు తెలిపారు.

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కామారెడ్డి జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎస్.వెంకట్ గౌడ్ , మోతీరాం ,కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులుగా రవీందర్ ,సురేష్ గొండా, ముదాం అరుణ్, రేణుక ,ఖలీల్ ,అజయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జైనుల్లబద్దీన్ సేవలు ఆదర్శప్రాయం: జిఎం దేవేందర్




నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం వేదికగా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జి.ఎం సర్వే కార్పోరేట్ ఏరియా ఉన్నతాధికారి ఎండీ జైనుల్లబద్దీన్ పదవి విరమణ సందర్భంగా ఏరియా జిఎం జి.దేవేందర్ శల్వాలతో ఘనంగా సన్మానించి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఒ.టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, పీఎం శ్యామ్ సుందర్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



భారతీయ జనతా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జల్-జంగిల్-జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి సందర్భంగా మహనీయుడి చిత్ర పటానికి పూల మాల ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీమ్ అని ఆ మహనీయుని ప్రతి గిరిజన బిడ్డ మరవడు అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను (అనగా న్యాయస్థానాలు, చట్టాలు) తోసిపుచ్చాడనీ, అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడనీ, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడనీ గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు రవి, బలు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని జాతీయ రహదారులు నేం.44, 161 ల పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టేక్రియాల్, పొదుర్తి, భిక్నూర్ గ్రామాల వద్ద ప్రమాదాల సూచికలు ఏర్పాటు చేయాలని, స్టిక్కర్లు అంటించాలని తెలిపారు.అదేవిధంగా జంక్షన్ల వద్ద లైటింగ్ ఏర్పాటుచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఫైన్ విధించాలని సూచించారు. మండల స్థాయిల్లో పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని తెలిపారు. అవసరమైన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల సహకారంతో అరికట్టాలని తెలిపారు. బ్లడ్ బ్యాంకులో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన స్టాప్ లో ఆర్టీసీ బస్సులను నిలిపే విధంగా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, రోడ్లు భవనాలు శాఖ ఈఈ రఘు శంకర్, డిఎస్పీ నాగేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జాతీయ రహదారుల అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులను తనిఖీ చేసిన తర్వాతనే రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫార్సు చేయాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్, చైర్మన్ , జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత అధికారులు చట్టం ప్రకారం పరిశీలించి సిఫారసు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 127 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో 19 ప్రతిపాదనలు రాగా 17 ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చుటకు అంగీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు, ల్యాబ్ లు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమతితో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. జిల్లా కమిటీ ప్రతీ నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటుచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కానీ ఆసుపత్రులను తనిఖీ చేసి నోటీసులు జారీచేయడంతో పాటు ఫైన్ విధించాలని అన్నారు. రిజిస్టర్ అయిన ఆసుపత్రుల డాక్టర్లు మారితే వెంటనే అట్టి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కి తెలియ జేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యుల పేర్లు, వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటుచేయాలని, చికిత్సలకు చెల్లించు టారిఫ్ వివరాల బోర్డు ఏర్పాటుచేయాలని, ఫైర్ సేఫ్టీ, బయో వేస్ట్, తదితర వాటిని పరిశీలించాలని తెలిపారు. తనిఖీ కొరకు వచ్చే అధికారులకు సహకరించాలని, ప్రతీ నెల రిపోర్ట్స్ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్ర శేఖర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. ఏం.వి. రమణ, ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.. ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం వట్టెముల-శాత్రాజుపల్లిలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో నిన్న కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు ఇక్కడ ప్యాక్స్ డైరెక్టర్ రాజయ్య మ్యాకల శ్రీనివాస్ సతీష్ రెడ్డి బాలయ్య సాయి గౌడ్ గుడిసె అనిల్ స్వామి రెడ్డి మధుసూదన్ శ్రీనివాస్ రాజిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోనె శ్రీనివాసుకు శుభాకాంక్షలు తెలియజేసిన కొండ శైలేందర్ గుప్తా



నీలగిరి వార్త కామారెడ్డి:-

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈరోజు అయ్యప్ప సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోనె శ్రీనివాస్కు శుభాకాంక్షలు తెలియజేసిన కొండ శైలేందర్ గుప్తా. ఈ సందర్భంగా కొండ శైలేందర్ గుప్త మాట్లాడుతూ గోనె శ్రీనివాస్ అన్న మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించాలని అభినందించడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొమురం భీమ్ జయంతి ఉత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున "కొమురం భీమ్" జయంతి ఉత్సవాలను కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొమురం భీం గారు తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు. అందుకే అతని పేరు మీద కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ని ఏర్పాటు చేశారని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆర్ శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి అంజయ్య అధ్యాపకులు మహేందర్ జయ భరత్ రెడ్డి గోపి మహేందర్ రెడ్డి సంతోష్ దేవయ్య రవీందర్ అశోక్ శ్రీనివాసరావు మంగమ్మ లత అరుణ స్వప్న, జ్యోతి దీపిక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన సమయానికి బస్సులు రావడం లేదని వినతి పత్రం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బిబిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ బిబిపేట రూట్ లో సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో పలుమార్లు విద్యార్థులు పడుతున్న అవస్థలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశానుసారం ప్రకారం మంగళవారం బీబీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి సలీం కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర కు వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు.

## చేప పిల్లలను చెరువులో వదిలిన కామారెడ్డి ఎమ్మెల్యే





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజక వర్గ పరిధిలోనీ భిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జంగంపల్లి పెద్ద చెరువులో 100% రాయితీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమములో పాల్గొని చెరువులో చేప పిల్లలను వదిలిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

